# అంతరిక్షం నుండి మార్చి 12న

## భూమి మీదికి సునీత విలియమ్స్..!?



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ గత ఎనిమిది నెలలుగా ఐ ఎస్ ఎస్ లో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. నాసా ఇప్పుడు ఆమెతో పాటు తన తోటి వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకు వచ్చే దిశగా చర్యలు ముమ్మరం చేసింది.

2వ పేజీలో...

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ



*రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం*

*ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు*

*ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్*

*చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస*

వాషింగ్టన్,ఫిబ్రవరి 13: అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఏ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు.

2వ పేజీలో...



# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

**నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**

**విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13 : ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయం లో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



## కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు.

2వ పేజీలో...

**సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ**

# హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు



2వ పేజీలో...

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

## స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం



తంజావూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు.

2వ పేజీలో...

# బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు



- -క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
- -కెటిఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
- -టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు

2వ పేజీలో...

# క్షయ బాధితులకు అండగా ప్రభుత్వం



3వ పేజీలో...

- -క్షయ రహిత తెలంగాణ లక్ష్యం ఇంకా పనిచేస్తున్నాం.
- -క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్
- -మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.. గురువారం హైదరాబాదు లోని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో 8 ఫార్మా కంపెనీలు క్షయ బాధితులకు 2 కోట్ల 80 లక్షల రూపాయల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్) ను తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో చికిత్స కాలం పూర్తి అయ్యేవరకు ప్రతి నెల న్యూట్రిషన్ కిట్స్ ను అందిస్తున్నందుకు మంత్రి అభినందించారు.

- -భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- -వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం
- -రాష్ట్ర ప్రజలకు, ప్రజా ప్రభుత్వంనికి వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి
- -మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

# మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం



2వ పేజీలో...



# స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

- *-లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?*
- *-రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏం చేస్తారు..?*
- *-ఎక్స్‌వేదికగా బ్యాంకు సిబ్బందిపై కేటీఆర్ మండిపాటు*

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13 : రైతులపై బ్యాంకు సిబ్బం ది వ్యవహరిస్తున్న తీరు సరైందికాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని..

2వ పేజీలో...

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్ క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారని, ఇంకా



రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్ఘన్ పూర్లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది



లీగల్ నోటీసులు ఇవ్వడానికి వె ళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

## అంతరిక్షం మార్చి 12న భూమి మీదికి సునీత విలియమ్స్.!?

మొదటిపేజీ తరువాయి...

ఇందుకోసం ఈ అమెరికా అంతరిక్ష సంస్థ ఎలోన్ మస్క్కి చెందిన స్పేస్ఎక్స్ సహాయం తీసుకుంటోంది. క్రూ రొటేషన్ పేరుతో నాసా ఈ క్రూ-10 మిషన్ ప్రయో గించనుంది. ఈ నేపథ్యంలో నాసా, స్పేస్ఎక్స్ సంస్థలు క్రూ-10ని పంపించేందుకు పాత అంతరిక్ష నౌకను ఉపయోగించాలని నిర్ణయించాయి. అయితే ఇంతకు ముందు ఈ రెస్క్యూ మిషన్ కోసం కొత్త స్పేస్ క్రాఫ్ట్ను ఉపయోగించాలని ప్లాన్ చేశాయి. ప్లాన్ను మార్చుకున్న నాసా అండ్ స్పేస్ఎక్స్:నాసా వెబ్సైట్ నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం.. మిషన్ కోసం క్రూ-10ని మార్చి 12, 2025న ప్రయోగించొచ్చు.. అయితే నాసా ఈ తేదీని కూడా మార్చే అవకాశం ఉంది. ఇది ఈ మిషన్ ప్రిపరేషన్స్, ఫ్లైట్ రెడీనెస్ ప్రాసెస్ పూర్తి చేయడంపై ఆధారపడి ఉంటుంది. క్రూ-10తో కొన్ని రోజుల హ్యాండోవర్ పీరియడ్ను పూర్తి చేసిన తర్వాత క్రూ-9 ద్వారా ఈ వ్యోమగాములు తిరిగి భూమికి చేరనున్నా రు. హ్యాండోవర్ పీరియడ్లో అంటే క్రూ-10 టీమ్ ఐ ఎస్ ఎస్ కి చేరుకున్న తర్వాత ఇప్పటికే అక్కడ ఉన్న సిబ్బంది నుంచి తమ పని గురించి సమాచారాన్ని పొందుతుంది. ఇవన్నీ అనుకున్నట్లుగానే సవ్యంగా జరిగితే ఇద్దరు సిబ్బంది మధ్య సేఫ్ ట్రాన్సిషన్ జరుగుతుం ది.పాత ప్రణాళిక ఇదే!: సునీతా విలియమ్స్ను తిరిగి తీసుకురావడానికి నాసా, స్పేస్ఎక్స్ పాత ప్రణాళిక ప్రకారం..క్రూ-10 కోసం కొత్త డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ను లాంచ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడు స్పేస్ఎక్స్ ఈ మిషన్ కోసం "ఎండ్యూ రెన్స్" అనే పాత డ్రాగన్ని పంపాలని నిర్ణయించు కుంది. అయితే కొత్త డ్రాగన్ స్పేస్క్రాఫ్ట్ ప్రయోగానికి సిద్ధం చేసేందుకు మరింత సమయం పడుతుందని, అందుకే పాత వ్యోమనౌకను ప్రయోగించాలని నిర్ణయం తీసుకున్నట్లు నాసా తెలిపింది. ప్రణాళికలో ఈ మార్పుతో సునీతా విలియమ్స్, ఆమె తోటి వ్యోమగాములను త్వరగా భూమికి తీసుకు రావచ్చని అమెరికా అంత రిక్ష సంస్థ భావిస్తోంది. ఇకపోతే ఈ "ఎండ్యూరెన్స్" డ్రాగన్ వ్యోమనౌక ఇప్పటి వరకు మొత్తం 3 సార్లు అంటే క్రూ-3, క్రూ-5, క్రూ-7 మిషన్లలో ఐ ఎస్ ఎస్ కి వెళ్లింది. ఇప్పుడు నాలుగోసారి ఈ స్పేస్క్రాఫ్ట్ క్రూ-10తో ప్రయాణించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆపరేషన్ కోసం నలుగురు వ్యోమ గాములను సిద్ధం చేసింది,క్రూ-10 మిషన్.. కమాండర్ ఎన్ ఏ ఎస్ ఏ ఆస్ట్రోనాట్ అన్నే పైలట్, ఆస్ట్రోనాట్ నికోల్ అయర్స్మిషన్, స్పెషలిస్ట్:జపాన్ ఏరోస్పేస్ ఎక్స్ప్లోరేషన్, ఏజెన్సీ జాక్సా,కి చెందిన టకుయా ఒనిషి,రష్యా అంతరిక్ష సంస్థ రోస్కో స్మోస్కు చెందిన కిరిల్ పెస్కోవ్. క్రూ-10 ఐఎస్ ఎస్ కు చేరుకున్న తర్వాత క్రూ-9లో నాసాకు చెందిన నిక్ హైగ్, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ గోర్బునోవ్ భూమికి తిరిగి రానున్నారు. అయితే క్రూ-10 మిషన్ను మార్చి 12న ప్రయోగిస్తే అదే నెల చివరిలోగా సునీతా విలియమ్స్తో సహా ఐ ఎస్ ఎస్ లో చిక్కుకున్న వ్యోమగాము లందరూ భూమికి తిరిగి వస్తారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి...

ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉ ండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్లు, 35 బాత్ రూమ్లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి



గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# హైదరాబాద్లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: హైదరాబాద్లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య,రవాణారంగం, డిజిటల్ రంగంలో గూగుల్ సహకారం అందిస్తుందని ఆ సంస్థ ప్రతినధులు ప్రకటించారు.




# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి...



కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు



కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..

## బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు.

## మణిపూర్లో రాష్ట్రపతి పాలన

మొదటిపేజీ తరువాయి...

అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు. అప్పట్నుంచి మణిపూర్ రావణకాష్టంలా మండుతూనే ఉంది. ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైందని సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన విధిస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.

ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రవాణాశాఖ తరపున భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు చుసించారు. రానున్నది ఎండాకాలం ఇప్పటికే ఎండలు వేడి ప్రారంభమైంది రాబోయే రోజులలో ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి - చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు కేటాయించిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పని చేసే ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని

అన్నారు. అంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోకకుమార్, డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కష్టానికి ప్రత్యామ్నాయం లేదు

## జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడాల్సిందే

## జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి లోకేష్



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గర దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. జేఈఈ మెయిన్ - 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావు, మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్న ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో నాకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేష్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది నా ఆలోచన, జాబ్ రెడీ యూత్ ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించలనేది నా ధ్యేయమని అన్నారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం నాలుగు నెలలు అమీర్ పేట లో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ అవసరం

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నంగునూరు విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో. షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అవగాహన కల్పించిన రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిద్దిపేట షీటీమ్ సిబ్బంది. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించడంజరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు

## డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి

## రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ




రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి మాట్లాడుతూ ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని, ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఆర్ఓ లు 194, మంది ఏ ఆర్ఓలు 75 మంది , ఎంపీడీవోలు, ఎంపీఓలు శిక్షణకు హాజరయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీఎల్ పీఓ నరేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 13: ఈనెల 27న జరగనున్న మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని మేదటి ప్రాదాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ తెలిసే విధంగా ప్రజలలో కి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికిని వేములవాడ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# క్షయ బాధితులకు అండగా ప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా క్షయ బాధితులకు అండగా నిలిచి న్యూట్రిషన్ ఫుడ్ ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్ - ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో క్షయ నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన లో భాగంగా రాష్ట్రంలో అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో (9 జిల్లాలలో) 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ఉదృతంగా నిర్వహిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన, యాక్టివ్కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. క్షయ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. క్షయ వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ నిధులతో న్యూట్రిషన్ కిట్స్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు, ప్రతినెల చికిత్స కోసం వెయ్యి రూపాయల నగదును అందిస్తున్నామన్నారు. వంద రోజుల పాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమల్ హాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డా. రాజేశం, డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ దాన్, డాక్టర్ శ్రీగణ, డా. మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సులభ మార్గంలో నేరస్తులను పట్టుకోవాలి

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధ్యమైనంత వరకు ఉపయోగించుకొని తక్కువ సమయంలో సులభ మార్గంలో నేరాలను శోదించాలని జిల్లా అదనపు ఎస్పి ఎస్.మహేందర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో జిల్లాలోని అన్నీ పోలీస్టేషన్లలో కొత్తగా నియామకం అయిన పోలీస్ సిబ్బందికి రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం జిల్లా అదనపు ఎస్పి ఎస్.మహేందర్ నేతృత్వంలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ శిక్షణలో పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబందించిన సి సి టి ఎన్ ఎస్, ఈసాక్ష్య, దర్పన్, సి ఈ ఐ ఆర్ పోర్టల్, ఐ ఆర్ ఏ డి, సైబర్ అవేర్నెస్, ఈ చాలన్ వంటి సంబందిత అప్లికేషన్స్ పైన రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని, నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధ్యమైనంత వరకు ఉపయోగించుకొని తక్కువ సమయంలో సులభ మార్గంలో నేరాలను శోదించవచ్చు అని, ఈ శిక్షణ ద్వారా విదులను సమర్దవంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులకు సహాయకరంగా ఉండడానికి తోడ్పడుతుందని అయన అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సూధన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు

సూర్యాపేట,యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: మహావీర చక్ర, క్లానల్ సంతోష్ బాబు ప్రాణ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం కావాలని ఆయన సతీమణి బిక్కు మల్ల సంతోషి అన్నారు. గురువారం మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు 42వ జయంతి సందర్భంగా వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపును ప్రారంభించారు. పేదలకు అన్నప్రసాదం నిర్వహించి శిబిరంలో యువత ఎక్కువగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి ఆశయ సాధనలో యువత ఆలోచన పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ యామా సంతోష్, యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సింగిరి కొండ రవీందర్, పబ్బతి వేణుమాధవ్, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్ కుమార్, గుమ్మడ వెల్లి శ్యాంసుందర్, మిర్యాల సుధాకర్, మైలవరపు సతీష్, చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట, ధర్మ గుండం, ఆలయ ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలసి పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. అనతరం అయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా జాతర ఏర్పాట్లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారి వాహనాల



పార్కింగ్ నిమిత్తం గత సంవత్సరం కంటే ఎక్కువ పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని పార్కింగ్ ప్రదేశాల్లో విధులలో ఉన్న సిబ్బందికి టెంట్ మంచి నీటి సదుపాయలు కలిగించాలన్నారు,పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్ల వద్ద సూచిక బోర్డ్స్,ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రధాన అలయంతో పాటుగా అనుబంధ దేవాలయాల వద్ద ,పార్కింగ్ ప్రదేశాల వద్ద,శివార్చన ప్రదేశంలో,ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ ఈ. ఓ వినోద్, ఆలయ ఈ. ఈ రాజేష్, డి. ఈ మహిపాల్ రెడ్డి,ఏఈఓ శ్రవణ్ కుమార్,ఏఈ రామ్ కిషన్ రావు, ఎస్.ఐ లు ప్రేమనందం, రాజు,సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో స్థిరంగానే పరిస్థితులు

## పూంఛ్ ఘటనపై సైన్యం వివరణ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13:భారత్-పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఉల్లంఘన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు 'భారీగా ప్రాణనష్టం' జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య వివరాలను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో ఇదే తొలి ఘటన. అయితే, గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొంతమంది చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమయ్యారు. వీరిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇక, ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్ సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వద్ద మంగళవారం జరిగిన బాంబు పేలుడులో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు గాయపడ్డారు. మృతుల్లో ఒకరు కెప్టెన్. 'భారత్-పాక్ సైన్యాల మధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఈడీ పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలం రేగింది. కానీ, ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాము. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకొన్నాయన్న సైన్యం.. అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది.భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి.జమ్మూలోని అఖ్నూర్ ఎల్ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థాన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

# హైకమాండ్‌కు రేవంత్‌కు మధ్య దూరం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: రాహుల్ గాంధీని కలిసేందుకు రేవం త్ చేసే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. తమ మధ్య గ్యాప్ లేదని రేవంత్ అంటున్నారు. కానీ మంత్రివర్గ విస్తరణకూ అనుమ తి రాకపోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి.. మంగళ వారం కాంగ్రెస్ ముఖ్య నేత, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వరంగల్ టూర్ పెట్టుకున్నారు. అక్కడ ఓ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత ఆయన రైల్లో చెన్నై వెళ్లాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రాహుల్ బయలుదేరక ముందే క్యాన్సిల్ అయింది. అసలు ఖరారు అయినట్లుగా ఎవరికీ సమాచారం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలియదు. అందరికీ క్యాన్సిల్ అయిన సమాచారమే తెలిసింది. రాహుల్ వస్తూంటే.. తమ పార్టీ ప్రభుత్వం ఉన్న రాష్ట్ర సీఎంకు సమాచారం ఇవ్వరా ? అన్న చర్చ జరుగుతోంది. రాహుల్ కు.. రేవంత్ కు మధ్య గ్యాప్ ఉందని జరుగుతున్న ప్రచారానికి ఇది మరింత బలం చేకూరుస్తోంది. రాహుల్ గాంధీతో నాకు గ్యాప్ లేదు .. నేనే ఆయన అపాయింట్ మెంట్ అడగలేదు అని ఇటీవల ఢిల్లీలో రేవంత్ రెడ్డి మీడియాకు చెప్పుకున్నారు. ఇలా చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటేనే సమస్య ప్రారంభమయిందని రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ ఓ స్పష్టత వస్తుంది. చాలా కాలంగా రాహుల్ గాంధీ .. రేవంత్ రెడ్డిని కలవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో మాత్రమే అధికారంలో ఉంది. ఏ పార్టీకి అయినా ముఖ్యమంత్రులు కీలకం. అందుకే కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాలకు..త కార్యక్రమాలకు రేవంత్ రెడ్డిని పిలుస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్లుగా జాబితాలో చేరుస్తున్నారు. కానీ రాహుల్ గాంధీ ఆయనకు ప్రత్యేకంగా సమయం ఇవ్వడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. తాను సమర్పించిన జాబితా విషయంలో అభ్యంతరాలు ఉన్నందునే పర్మిషన్ ఇవ్వడం లేదనుకున్న రేవంత్ రెడ్డి తన జాబితా ఏమీ లేదని అంతా హైకమాండ్ కష్టమేనని వారు ఎవరితో ప్రమాణం చేయించమంటే వారితో చేయిస్తానని ఢిల్లీల ప్రకటించారు. అదే సమయంలో రేవంత్ రెడ్డికి పార్టీపై పట్టు తగ్గించేందుకు హైకమాండ్ ప్లాన్ చేస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించబోతున్నట్లుగా హైకమాండ్ లీకులు ఇచ్చింది. ఎప్పుడూ లేని విధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలని నిర్ణయించారు. ఎస్సీ,ఎస్టీ, రెడ్డి, ముస్లిం సామాజికవర్గాల నేతలకు అవకాశం ఇవ్వనున్నారు. అలాగే పార్టీలోని ఇతర పదవుల భర్తీపైనా ప్రకటన చేయనున్నారు. కానీ మంత్రి వర్గ విస్తరణకు మాత్రం హైమాండ్ ఇంకా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. ఢిల్లీ వెళు _న్నారు..కాంగ్రెస్ పెద్దల్ని కలుస్తురు కానీ రాహుల్ ను మాత్రం రేవంత్ కలవలేకపోతున్నారు. దీంతో ఆయనకు రాహుల్ కు మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. దాన్ని పూడ్చడానికి అయినా ఓ సారి రాహుల్ తో భేటీ కావాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ అవకాశం మాత్రం రావడం లేదు. మంత్రివర్గాన్ని విస్తరించకపోవడం వల్ల పాలనపై ప్రభావం పడుతోందన్న అసంతృప్తి వ్యక్తమవుతున్నా.. హైకమాండ్ ఇదే పద్దతిలో ఉంది. రేవంత్ రెడ్డికి ఇచ్చే ప్రాధాన్యతను తగ్గించే క్రమంలోనే ఇదంతా చేస్తున్నారని రాజకీయవర్గాలు అంటున్నాయి. ఈ ప్రచారాన్ని తగ్గించుకోవడానికి రేవంత్ అర్జంట్ గా రాహుల్ తో సమావేశం కావాల్సి ఉంది. మరి సాధ్యమవుతుందా ?

# డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకొని తీరుతామని గుమ్మడిదల రైతులు పోరుబాట పట్టారు. మండలంలోని, ప్యారానగర్ దగ్గరలో ఉన్న 152 ఎకరాల భూముల్లో డంపింగ్ యార్డ్ పెట్టాలని జిహెచ్ఎంసి నిర్ణయించడంతో, రైతులలో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గుమ్మడిదల లోని అన్ని గ్రామాల్లో రైతులు మంచి కూరగాయలు పండిస్తుంటారు. ప్రతిరోజు ఈ మండలంలోని గ్రామాల నుండి సుమారుగా 20 టన్నుల కూరగాయలు బోయిన్పల్లి, కూకట్ పల్లి, షాపూర్ నగర్, మూసాపేట్ మార్కెట్ లకు వెళ్తుంటాయి. సుమారుగా 2 వేల లీటర్ల పాలు కూడా ఇక్కడి రైతులు ప్రతిరోజు ఉత్పత్తి చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ చేపట్టడం వలన తమ ప్రాంతంలో గాలి, నీరు కాలుష్యం అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డ్ ని ఎలాగైనా అడ్డుకుంటామని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహిళా రైతులు, యువ రైతులు పెద్ద ఎత్తు న పాల్గొంటున్నారుడంపింగ్ యార్డ్ విషయంలో కల్పించుకోవా లని రైతులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు పోస్ట్ కార్డ్స్ పంపాలని నిర్ణయించారు డంప్ యార్డ్ చేపట్టడం వలన, తమకు ఏ విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయో వివరిస్తూ, డంప్ యార్డ్ వేరే ప్రాంతాలకు తరలించాలని వారు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రిని కోరనున్నారు. ఇక్కడి రైతులు, జిల్లాలోని కాంగ్రెస్ లీడర్ల సహాయంతో, ముఖ్యమంత్రిని స్వయంగా కలవటానికి కూడా తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇవేవి తమకు పట్టనట్టుగా, డంప్ యార్డ్ సైట్ కు రోడ్డు వేస్తున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు ఫారెస్ట్ ల్యాండ్ లో ఉన్న చెట్లు నరికి, డంప్ యార్డ్ కు రోడ్డు వేయటం గమనార్హం. తాము గ్రామాలకు రోడ్లు వేసుకోవటానికి అనుమతి ఇవ్వని అటవీ శాఖ అధికారులు, జీహెచ్ ఎంసీ చెట్లు కొట్టి రోడ్డు వేసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జీహెచ్ ఎంసీ చేస్తున్న పనులను రైతులు అడ్డుకోకుండా, అక్కడ పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి తమ పని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. గుమ్మడి దల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ. ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు ర్యాలీలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, గ్రామ యువకులు రైతులు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ నిర్వహించారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేస్తున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నుండి ప్రజలను కాపాడాలని భవిష్యత్తు తరాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు . డంపింగ్ యార్డ్ నిర్ములించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెబుతున్నారు.

# కోతులే అజెండాగా ఎలక్షన్స్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: తెలంగాణలో మరికొద్ది నెలల్లో పంచాయతీ ఎన్నికల ఢంకా మోగనుంది. దీంతో ఆశావహులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేవారు కోతుల సమస్యే ప్రధానంగా ప్రచారంలో దిగనున్నారు. కోతుల బెడదను తీర్చేవారినే సర్పంచ్‌గా కానీ ఎంపీటీసీగా కానీ గెలిపిస్తామంటూ ఓటర్లు కూడా తెగేసి చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావహులు కూడా ఇప్పటి నుంచే కోతులను పట్టించే పనిలో బిజీ అయ్యారు. కొన్ని గ్రామాల్లో అయితే ముందుగానే తీర్మానాలూ చేసుకున్నారు.2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోతుల బెడద తీర్చినందుకు హనుమకొండ జిల్లాలో ఒకరిని సర్పంచ్‌గా గెలిపించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ దూడల సంపత్ రోజుకో వేషం వేసుకుని కోతులను గ్రామం నుంచి తరిమేశాడు. అందరి సహకారంతో రూ.లక్ష వరకు విరాళాలు సేకరించి ఆంధ్రప్రదేశ్ నుంచి మంకీ క్యాచర్లను పిలిపించి కోతులను అటవీ ప్రాంతంలో వదిలేలా చేశాడు. దాంతో 2019 ఎన్నికల్లో ఆయన భార్య ప్రమీలను గ్రామస్తులు సర్పంచ్‌గా గెలిపించారు.గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా రాష్ట్రంలో ఏ మూలన చూసినా కోతుల బెడద ఎక్కువైంది. రాష్ట్రంలో ఏకంగా 35 లక్షలకు పైగా కోతులు ఉన్నాయంట. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా కోతులు దాడులు చేస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడటంతో పాటు గుంపుగా దాడి చేయడంతో ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. రాష్ట్రంలో సంవత్సరానికి వెయ్యి మందికి పైగా గాయపడుతుండగా, పదుల సంఖ్యలో చనిపోతున్నారని అధికారులు చెబుతున్నారు. పంట పొలాల్లో ఇష్టారీతిన నాశనం చేసి రైతులకు నష్టాన్ని కూడా కలిగిస్తున్నాయి.రోజురోజుకూ పెరుగుతున్న కోతుల సంఖ్యని తగ్గించేందుకు అధికారులు కొత్త మార్గాలను



వెతుకుతున్నారు. కోతుల ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ కోసం 2020 డిసెంబర్‌లో నిర్మల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో మంకీ రెస్క్యూ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్, ఫార్మాసిస్టు, నలుగురు సిబ్బందిని ఈ సెంటర్‌లో నియమించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు కోతులను పట్టుకొని నిర్మల్‌కి తీసుకొస్తే అక్కడ వాటికి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తారు.కోతులను పట్టుకోవడానికి మంకీ క్యాచర్లు ఒక్కో కోతికి వెయ్యి రూపాయల వరకూ డిమాండ్ చేస్తున్నారు. అంటే సుమారు వంద కోతులకు రూ.లక్ష చెల్లించాలనమాట. అసలే నిధుల కొరత ఉండటంతో చేసేదేమీలేక అధికారులు చేతులెత్తేశారు. దాంతో ఓటర్లు కూడా తమ సమస్య పరిష్కారానికి పంచాయతీ ఎన్నికలే సరైన సమయమని డిసైడ్ అయ్యారు. కోతుల సమస్య తీర్చిన వాళ్లకే తమ ఓట్లు వేస్తామంటూ కండీషన్ పెట్టడంతో అభ్యర్థులు కూడా ఆ పనిలో పడ్డారు.

# పారిశ్రామికోత్పత్తి పడక

## తయారీ రంగం వెలవెల

## డిసెంబర్‌లో 3.2 శాతమే..

## 4.31 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ, శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి13: దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకోవడంతో తయారీ రంగం వెలవెల పోతోంది. సరుకులకు డిమాండ్ తగ్గడంతో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) నాలుగు నెలల కనిష్టానికి పడిపోయినట్లు స్వయంగా ప్రభుత్వ గణంకాలు స్పష్టం చేస్తున్నాయి. గడిచిన ఏడాది 2024 డిసెంబర్‌లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 3.2 శాతానికి పడిపోయిందని బుధవారం కేంద్ర గణంకాల శాఖ తెలిపింది. ఇంతక్రితం నవంబర్‌లో 5 శాతంగా నమోదయ్యింది. ఇదే నెలలో తయారీ రంగంలో 5.8 శాతం పెరుగుదల ఉండగా.. డిసెంబర్‌లో 3 శాతానికి పరిమితమవడం ఆందోళనకరం. నవంబర్‌లో 1.9 శాతం పెరిగిన గనుల రంగం.. డిసెంబర్‌లో 2.6 శాతం వృద్ధిని కనబర్చింది. విద్యుత్ ఉత్పత్తి 4.4 శాతం నుంచి 6.2 శాతానికి పెరిగింది. మౌలిక వసతులు, నిర్మాణ రంగ ఉత్పత్తులు నవంబర్‌లో 8.1 శాతం వృద్ధిని సాధించగా.. డిసెంబర్‌లో 6.3 శాతానికి తగ్గాయి. జనవరికి సంబంధించిన ఐఐపి గణంకాలను మార్చ్ 12న విడుదల చేయనున్నారు. ఈ ఏడాది జనవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.31 శాతంగా చోటు చేసుకుంది. 2024 డిసెంబర్‌లో ఇది 5.22 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన నెలలో అహారోత్పత్తుల ధరలు 6 శాతంగా ఉండగా.. ఇంతక్రితం నెలలో 8.4 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. జనవరిలో ముఖ్యంగా కొబ్బరి ఆయిల్ 54.2 శాతం, ఆలు 49.6 శాతం, కొబ్బరి 38.7 శాతం, అల్లం 30.7 శాతం, బటానీలు 30.2 శాతం చొప్పున పెరగడం గమనార్హం.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: స్థానిక సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి. స్టేజ్–02 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి. స్టేజ్–02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ –02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత స్టేజ్–02అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అనుకూలంగా మార్చుకోవాలి




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: విద్యార్థులు తమకు అంది వచ్చిన అవకాశాలను అనుకూలంగా మార్చుకొని జీవితంలో ముందుకు సాగాలని సూర్యాపేట టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల కళాశాలలో వ్యవస్థాపకతపై రెండు రోజుల అవగాహన సదస్సు ను మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎండ్ ఎంటర్ప్రెన్షిప్ డెవలప్మెంట్ వారు పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నటువంటి విద్యార్థినిలందరికి గురువారం సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమం పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణ టూ టౌన్ ఎస్సై ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ ప్రతి యువత ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని, తద్వారా స్వయం ఉపాధి చేసుకోవాలని, అన్ని రకాల అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకుని ముందుకు వెళ్లాలని, విద్యార్థులు ఈ లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాష్పంగు జ్యోతి, ఎన్ ఐ ఈ ఎస్బిఐ డీ ప్రాజెక్ట్ మేనేజర్ కొలను కోటేష్, అతిథులు మాజీ కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య, జ్యోతి కరుణాకర్, గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, సుంకరి రమేష్, యాతాకుల రాజయ్యమాదిగ, ఆకారపు పరిపూర్ణ చారి, భూపతి నారాయణ గౌడ్, బాష్పంగు అంబేద్కర్, యాతాకుల రుద్రమదేవి, ఎస్ ఎన్ 9 ఛానల్ సి ఓ షేక్ పాష, పడిదల ప్రసాద్, మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్, కళాకారుడు బిక్షపతి, కళాశాల సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: ఏడుపాయల జాతరలో ఏర్పాట్లు, భక్తుల వాహనాలు పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లను సవరించుకొని , పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు. అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం జయంతిని జయప్రదం చేయండి




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు గీత పని వారల సంఘం నిర్మాత నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం103వ జయంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమానికి నాయకత్వం వహించి భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం అను నినాదంతో తన జీవితాన్ని పేద ప్రజల హక్కుల కోసం పోరాడి గీసే వారికి చెట్టు దున్నేవారికి భూమి అని నినాదంతో ఎంతోమంది విద్యార్థులను, యువకులను, మేధావులను ఉద్యమాన్నికి పురికోల్పి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులను తయారు చేసిన ఘనత అయినది అని అన్నారు. తన బాల్యంలో విద్యార్థులకు సూర్యాపేటలో హాస్టల్ నిర్మించి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పి వారికి స్కాలర్షిప్ ఇచ్చి చదివించిన గొప్ప నాయకుడని అన్నారు. ఈనెల 15న శనివారం 103 వ జయంతి సిపిఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ నందు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు కావున అన్ని ప్రజా సంఘ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు ఈ కార్యక్రమాన్ని పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశగాని హేమలత, అయితగాని కామేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు నూతన జీవ ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి జీవధ్వజస్తంభ ప్రతిష్టా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995లో దేవాలయ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటుచేసిన ధ్వజస్తంభం కొన్ని కారణాల వల్ల భిన్నం అయినందున నూతనంగా భక్తుల సహాయ సహకారాలతోటి జీవ ధ్వజస్తంభం ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు. మార్చి 3న జరిగే ఈ ప్రతిష్టా కార్యక్రమానికి శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీ అభినవోద్దండ విద్యా భారతి స్వామి వారి కరమలములచే ప్రతిష్టా కార్యక్రమం ఎంతో వైభవపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ పాలవరపు రామమూర్తి, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య బ్రాహ్మ0డ్ల పల్లి మనోహర్ గుప్తా, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్లపల్లి దేవి దత్తు, బోనగిరి విజయకుమార్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యామ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, చింతా వెంకన్న, మహంకాళి సోమయ్య, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భయాన్ని జయించండి పరీక్షలకు సన్నద్ధం కండి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: విద్యార్థి దశలో సహజంగా పరీక్షలంటే భయం కలుగుతుందని ఎవరతే భయాన్ని వదిలేస్తారో వారే కఠినమైన పరీక్షలను చాలా సులభంగా జాయిస్తారని, ప్రతి మనిషి భయాన్ని జయించాలన నాడే ఫలితాలు సాధిస్తారని ప్రముఖ కవి, గాయకుడు భవిష్య విద్యా సంస్థల డీన్ కొంపెల్లి దశరథ అన్నారు. భావితరాలకు ప్రేరణ కార్యక్రమంలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎస్ హైస్కూల్ లో పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షలకు వెల్లే సమయ%శీ%లో చాలా మనశ్శాంతి గా ఉండాలని ఎట్టి పరిస్థితిలో ఆందోళన చెందవద్దని సూచించారు. ఆ సమయంలో దైవం తో పాటు తల్లి దండ్రులు, ఇంట్లో ఉన్న పెద్దల పాదాలకు తప్పక నమస్కరించి వెళ్లాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ ఆశీస్సులు కూడా తీసుకోవాలని, ఇలా చేసిన విద్యార్థులు పరీక్షలో తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. ఇది శాస్త్రీయంగా కూడా రుజువైందని, అందుకే మానసిక శాస్త్రవేత్తలు ఇట్టి విషయాన్ని తరచూ గుర్తుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యా సంస్థల అసోసియేట్ డీన్ అజయ్ కుమార్, ఇంచార్జీ అక్కిరాజు గోపాల కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ చికూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వాడకంపై కేంద్రం నిఘా

### సరిహద్దు జిల్లాలపై గురి
### కర్ణాటక, తమిళనాడుకు అక్రమంగా చేరుతున్నాయని ఆరోపణ
### స్కామ్‌గా గుర్తించి రంగంలోకి దిగిన స్టేట్ విజిలెన్స్



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 13: రాయలసీమ జిల్లాలకు కేటాయించిన ఎరువులు అక్రమ మార్గంలో పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడుకు తరలుతున్నాయంటూ కేంద్ర ప్రభుత్వం గట్టి నిఘా పెట్టింది. ప్రధానంగా శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలకు ఈ ఏడాదికి ఎరువుల అవసరాలపై రూపొందించిన ముందస్తు ప్రణాళిక కంటే గత డిసెంబర్ నాటికి అత్యధికంగా అమ్ముడైనట్లు పేర్కొని ప్రత్యేక విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపినట్లు సమాచారం. యూరియాతో పాటు డిఎపి, కాంప్లెక్స్, ఎస్ఎస్పి, ఎంఒపి సేల్స్ పైనా అనుమానం వెలిబుచ్చింది. కేంద్రం ఆదేశాలతో హుటాహుటిన కదిలిన రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్‌ను, వ్యవసాయశాఖను రంగంలోకి దించింది. ప్లాన్ చేసినదానికంటే అధిక ఎరువులు అమ్ముడైనట్లు భావిస్తున్న శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో విజిలెన్స్ విభాగం విచారణ ముమ్మరం చేసింది. క్షేత్ర స్థాయి నుంచి సమాచారం సేకరిస్తోంది. చిత్తూరుతో పాటు మరికొన్ని జిల్లాల్లోనూ ఎరువుల అమ్మకాలపైనా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇదొక కుంభకోణమని, ఎరువుల కేటాయింపులు, అమ్మకాల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించే కొంతమంది ముఖ్య వ్యవసాయాధికారులు, ఎరువుల కంపెనీలకు చెందిన ప్రతినిధుల చేతివాటం వలన ఆయా జిల్లాలకు కేటాయించిన ఎరువులు పక్కదారి పట్టాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 50 శాతం అధికం: శ్రీసత్యసాయి జిల్లాలో గత రెండేళ్లతో పోల్చితే ఈ సంవత్సరం అధిక మొత్తంలో ఎరువుల అమ్మకాలు జరిగాయని ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఖరీఫ్‌నకు 14 వేల టన్నుల యూరియా కావాలని అంచనా వేయగా అంతకంటే 50 శాతం ఎక్కువగా అమ్ముడైందని చెబుతున్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో తీవ్ర కరువుంది. సాగు బాగా తగ్గింది. జిల్లాలోని 21 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. పంటల సాగు గణనీయంగా తగ్గిపోయి, కరువు తీవ్రంగా ఉండగా ప్లాన్ చేసినదానికంటే 50 శాతం అదనంగా ఎరువులు అమ్ముడు కావడం వెనుక గోల్‌మాల్ ఉందని అనుమానిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఎరువులు నిల్వ చేసేందుకు గోదాములు లేవు. రైల్వే రేక్ సౌకర్యం కూడా లేదు. అనంతపురం జిల్లాపైనే ఆధారం. అక్కడి నుంచి సత్యసాయి జిల్లాకు రావాల్సిన ఎరువులు మధ్యలోనే పక్కదారి పడుతున్నాయన్నది ప్రధాన ఆరోపణ. అనంతలో కూడా..: మరోవైపు అనంతపురం జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉందన్నది కేంద్రం ప్రాథమిక అంచనా. అక్కడ ప్లాన్ కంటే 29 శాతం అధికంగా ఎరువులు సేల్ అయ్యాయని చెబుతున్నారు. మరో సరిహద్దు జిల్లా చిత్తూరుపైనా విజిలెన్స్ దృష్టి సారించిందని తెలిసింది. ప్రతి ఏటా తమిళనాడుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎరువులు అక్రమంగా రవాణా కావడం మామూలేనని, ఈ ఏడాది కూడా అలాంటిది జరిగిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఎరువుల వాడకంపై అనుమానం ఉన్న మరికొన్ని జిల్లాలపైనా నిఘా పెట్టారని తెలిసింది.

# స్విమ్స్ నియామకాల్లో మత వివక్షత చట్ట విరుద్ధం

## సిపిఎం రాష్ట్రకమిటీ




అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: తిరుపతి స్విమ్స్ మెడికల్ కళాశాలలో నాలుగు రేడియాలిజిస్టుల టీచింగ్ పోస్టులకు కన్సాలిడేటెడ్ పేమెంట్ మీద వాక్ఇన్ ఇంటర్వ్యూ ప్రకటనలో హిందూ మతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఎం రాష్ట్రకమిటీ తెలిపింది. మతాన్ని బట్టి వివక్షత చూపటం చట్ట విరుద్ధం, అప్రజాస్వామికమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో నడిచే విద్య,వైద్య సంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధనలకు, రాజ్యాంగ వ్యవస్థకు లోబడి పనిచేస్తాయని వెల్లడించారు. అవి కూడా లౌకిక సంస్థలే అని పేర్కొన్నారు. ఇప్పటివరకు లేని నిబంధనలు ఉన్నట్లుండి ఒక్కసారిగా ముందుకు తేవటంలో రాష్ట్రప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల పాత్ర కనిపిస్తుందని విమర్శించారు. మతం పేరుతో వివక్షతను ప్రదర్శించటం మంచిది కాదని సూచించారు.వెంటనే ఈ నిబంధనను ఉపసహరించుకొని అర్హులైన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకొని మతం పేరుతో సాగుతున్న ఈ వివక్షత పూరితమైన నిబంధనను రద్దు చేయాలని కోరారు.



ములుగు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: మేడారంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులను టార్గెట్ గా చేసుకొని చైన్ స్నాచర్లు భక్తుల బంగారంపై కన్నేస్తున్నారు.ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న ముసలివారిని టార్గెట్ గా చేసుకొని వారి మెడలోని బంగారాన్ని అపహరిస్తున్నారు. అటువంటి ఘటనే గురువారం రోజున వనదేవతల గద్దెల వద్ద చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోల్లకల్లు గ్రామానికి చెందిన సొల్తీ పుష్మమ్మ (70) అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లో నిల్చని ఉండగా అకస్మాత్తుగా వెనుక నుండి తన మెడలోని పుస్తెల తాడును ఒక మహిళ కత్తిరించి దొంగతనానికి పాల్పడింది.అయితే వెంటనే అప్రమత్తమైన పుష్మమ్మ ఆమెను పట్టుకోగా ఆ మహిళకు సంబంధించిన మరొక వ్యక్తి వచ్చి ఆమెను బలవంతంగా విడిపించడంతో దొంగతనానికి పాల్పడిన మహిళా పారిపోయింది.అయితే అక్కడే ఉన్న కొంతమంది భక్తులు దొంగతనానికి పాల్పడిన మహిళను తప్పించడానికి సాయపడిన వ్యక్తిని పట్టుకొని స్థానిక కంట్రోల్ రూమ్ లో అప్పచెప్పారు.అయితే పుష్మమ్మ తన మెడలోని మూడు తులాల బంగారు తాడులో కొంత పోయినట్టుగా రోధించింది.మహా జాతరలో దొంగల భీభత్సవం ఉంటుంది కానీ మినీ మేడారం జాతరలో కూడా దొంగలు దొంగతనానికి పాల్పడుతుంటుంటే భయాందోళనకి భక్తులు గురవుతున్నారు.

రెండవరోజు బంద్‌ను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. ఇంతటి పోరాటపటిమ చూపిన ప్రజానీకానికి, వారిని నడిపించిన వివిధ ప్రజాసంఘాలకు, పక్షాలకు అభినందనలు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని గిరిజన ప్రజానీకం కొనసాగించాల్సి వుంటుంది. మన్యం బంద్‌కు పార్టీ అభిమానాలకు అతీతంగా గిరిజనం కదిలారు. విద్యార్థులు, యువత రోడ్లమీదకు వచ్చారు. సామాన్య ప్రజానీకం కూడా ఎక్కడికక్కడ బంద్‌లో భాగస్వామ్యమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు, హెూటళ్లు, దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేశారు. వాహనాలు నిలిచిపోయాయి. నిరసనలు, బైఠాయింపులతో ఏజెన్సీ ప్రాంతం మారుమ్రోగింది. తమ మనుగడకు మూలమైన వివిధ ఏజెన్సీ చట్టాల అమలు, పరిరక్షణ విషయంలో గిరిజన ప్రజానీకంలో నెలకొన్న ఆందోళనే బంద్ పిలుపునకు ఈ స్థాయిలో స్పందన రావడానికి కారణం. ఈ వాస్తవాన్ని విస్మరించి ఎవరో తప్పుడు ప్రచారం చేసి, అపోహలు సృష్టిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం కార్పొరేట్లకు ఏజెన్సీని అప్పచెప్పడానికి వీలుగా 1/70 చట్టాన్ని సవరించాలంటూ రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజనులు ఆగ్రహంతో రోడ్డెక్కడానికి తక్షణ కారణం. స్పీకర్ వ్యాఖ్యలపై చర్చలు, నిరసనలు జరుగుతున్న సమయంలో కిమ్మనకుండా ఊరుకోవడం, బంద్ పిలుపు తరువాత కూడా అణచివేత చర్యలకు, ముందస్తు అరెస్టలకు దిగడం పట్ల సర్కారు ఆత్మశోధన చేసుకోవాలి.

నిజానికి దేశ వ్యాప్తంగా అటవీ ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఇప్పటిది కాదు. మైనింగ్ కోసమో, టూరిజం పేరుతోనో పచ్చటి అడవులను



కబళించడానికి ఎప్పటినుండో ఆ శక్తులు పావులు కదుపుతున్నాయి. వామపక్షాల చొరవతో రూపొందిన అటవీ హక్కుల చట్టంతో పాటు ఏజెన్సీ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్టు (1/70), అటవీ సంరక్షణ చట్టం, పంచాయతీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్టు (పెసా) వంటివి వారి ప్రయత్నాలకు అడ్డుగా ఉన్నాయి. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వీటిని నీరుగార్చి, అటవీ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించింది. మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ గిరిజన వ్యతిరేక కార్యక్రమాలను టిడిపి ఏనాడూ ఖండించకపోగా, ఇటీవల అటవీ సంరక్షణ చట్టానికి ప్రతిపాదించిన సవరణలను పార్లమెంటులో బలపరిచింది. టిడిపి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విజన్ 2047 డాక్యుమెంటుతో పాటు అనుబంధ పాలసీల్లోనూ కార్పొరేట్లకు భూ పందేరమే కీలకం కావడం, ఏజెన్సీ ప్రాంతానికీ అందులో పెద్ద పీట వేయడం గమనార్హం. ఈ పాలసీలు విడుదలైన తరువాతే అయ్యన్నపాత్రుడు వంటి నేతలు ఏదో ఒక సాకుతో గిరిజనుల హక్కులపై దాడికి తెగబడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం అదానీ సంస్థలకు, తాజాగా రాష్ట్ర మంత్రివర్గం నవయుగ వంటి సంస్థలకు ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడం కూడా గిరిజనులకు, అటవీ భూములకు పొంచి ఉన్న ముప్పునకు నిదర్శనం. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలే గిరిజనుల్లో భయాందోళనలకు, ఆగ్రహానికి కారణమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అడవిబిడ్డల్లో నెలకొన్న భయాందోళనలను పూర్తిగా తొలగించాలి.

త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ వేదికగా 1/70తో సహా ఇతర అటవీ చట్టాల పట్ల ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి విస్పష్టంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలను 100 శాతం గిరిజనులకే రిజర్వ్ చేస్తూ జిఓ నెంబర్ 3ని పునరుద్ధరించాలి. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సిని నిర్వహించాలి. గిరిజనుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం ద్వారా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన

# పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

## -గంగాధర మండలంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు.సమావేశంలో భాగంగా గంగాధర మండలం కురిక్యాల గ్రామం నుండి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.బైక్ ర్యాలీలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు వందలాదిగా బైకు ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు.పోటీ పరీక్షలను నిర్వహించిన క్రమంలో పేపర్ను లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పాలనలో జరిగిందని గుర్తు చేశారు.బిజెపి పార్టీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో అమ్ముడుపోయినట్లు మరోసారి అమ్ముడు పోవడానికి సిద్ధమైందన్నారు.పదేళ్లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి, గ్రామం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే కానీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పడ్నాల రాజన్న, చక్రపాణి,అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు ఉచిత వైద్య సేవలు

### ధన్యవాదాలు తెలియజేసిన ఆర్యవైశ్య ప్రతినిధులు



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: కరీంనగర్ పట్టణం లోని కార్తిక పిల్లల హాస్పిటల్ డాక్టర్ నీరుమల్ల అరవింద్ తండ్రి లేని నిరుపేద వైశ్య పిల్లలకు 12 సంవత్సరాల వరకు ఉచితంగా ఓపి కన్సల్టేషన్ పరిమితమైనమందులుఉచితంగాఅందించనున్నారు. సహృదయంతో నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు కోసం వైద్యులు అరవింద్ ముందుకు రావడం గొప్ప విషయం సంతోషకరమని ఆర్యవైశ్య నేతలు అన్నారు. ఈ మేరకు వైద్యులు అరవింద్ ను కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్ ఆర్సి పాత రాధా కిషన్ వేణుగోపాల్ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి పట్టణ ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఉన్నారు.

# వాట్సాప్ తో ఇంద్రకీలాద్రి సేవలు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: వాట్సాప్ ద్వారా ఇంద్రకీలాద్రి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం పౌర సేవలు సులభముగా పొందడానికి '95523 00009 అనే వాట్సాప్ నెంబర్ ను ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఏపీలో రెండో ప్రధాన దేవాలయం అయిన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దర్శనాలు, సేవలు బుక్ చేసుకోడానికి, విరాళము అందించడాన్ని సులభతరం చేసింది. ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకునేలా 9552300009 వాట్సాప్ నెంబర్ కు 'హై' అని వాట్సప్ లో మెసేజి చేయడం ద్వారా సేవలు అందుకోవచ్చునని ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం వాట్సాప్ లో టికెట్ పొందే విధానం: అందుబాటులోకి 150 సేవలు మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించింది. 150కిపైగా సేవలు ఇక్కడ నుంచి ప్రజలు పొందవచ్చని పేర్కొంది. బస్ టికెట్లు మొదలు కొని క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికేట్, దేవాలయాల దర్శనాలు ఇలా 161 సేవలు లభిస్తాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్ద నుంచి ఒక్క క్లిక్‌తో చాలా సేవలు లభించనున్నాయి. .ఇక్కడ క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాలనుకునే వాళ్లు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఓ ఏడాదిలో ఒకసారైనా ఈ క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకున్న వాళ్లు మాత్రమే ఈ వాట్సాప్‌లో క్యాస్ట్ సర్టిఫికేట్ తీసుకోగలరు. అలా తీసుకోని వాళ్లు మాత్రం ఒకసారి నేరుగా వెళ్లి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్ పొందగలుగుతారు. మీరు 9552300009 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోండి. ఆ తర్వాత వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నెంబర్‌కు మెసేజ్ పంపించాల్సి ఉంటుంది. హాయ్ అని పంపించాలి. సర్వర్ బిజీని బట్టి మీకు రిప్లై వస్తుంది. సర్వర్ బిజీగా ఉంటే లేట్‌గా రిప్లై వస్తుంది. లేకుంటే త్వరగా రిప్లై వస్తుంది. రిప్లై వచ్చిన తర్వాత సేవలను అన్వేషించండి అని వస్తుంది. ఆ సేవలను అన్వేషించండి బటన్‌పై క్లిక్ చేస్తే మెయిన్ మెనూలోకి వెళ్తారు. అక్కడ మీరు ఏ కేటగిరిలో సేవలు కావాలనుకుంటున్నారో ఆ విభాగం పై క్లిక్ చేయాలి. మీకు కావాల్సింది క్యాస్ట్ సర్టిఫికేట్ కాబట్టి రెవెన్యూ విభాగంపై క్లిక్ చేయాలి. రెవెన్యూ విభాగంపై క్లిక్ చేస్తే అందులో లభించే సేవల జాబితా మీకు కనిపిస్తుంది. అందులో 13 రకాల సేవలు ఉంటాయి. ఆ సేవల విభాగంలో మీకు క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం ప్రత్యేకంగా ఏం కాలమ్ కనిపించదు. కానీ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ జారీ అనే విభాగం ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ జారీ విభాగంపై క్లిక్ చేస్తే ఆధార్ కార్డు ఎంట్రీ చేసేందుకు కాలమ్ కనిపిస్తుంది. మీ ఆధార్ కార్డు ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. మీరు ఎంట్రీ చేసిన ఆధార్ కార్డు మీదా కాదా అని చెక్ చేసేందుకు ఓటీపీ కూడా వస్తుంది. అలా వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై క్లిక్ చేయాలి. ఒకసారి ఆధార్ వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత మీ తండ్రి, భర్త పేరు, మతం, విద్యార్హతలు, వైవాహిక స్థితి, మెయిల్ ఐడి అడుగుతుంది. ఇక్కడ మెయిల్ ఐడీ అనేది ఆప్షనల్. ఉంటే ఇవ్వొచ్చు లేకుంటే లేదు. ఈ వివరాలు నిర్ధారించుకోమని అడుగుతుంది. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలతో మ్యాచ్ అయితే మీరు తర్వాత దశకు తీసుకెళ్తుంది. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో మీ వివరాలు మ్యాచ్ కాకుంటే మాత్రం అక్కడితో సేవలు ముగిసిపోతాయి. అంటే మీరు నేరుగా వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవాలని సూచిస్తుంది. ఒకసారి వివరాలు పూర్తిగా ఇచ్చిన తర్వాత సమర్పించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అలా క్లిక్ చేసిన తర్వాత వాట్సాప్ ద్వారా వాళ్లకు మెసేజ్ వెళ్తుంది. కాసేపు ఆగిన తర్వాత అక్కడి నుంచి రిప్లై వస్తుంది. అందులో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే మీ వివరాలతో ఓ పేజీ వస్తుంది. అందులో ప్రస్తుతం మీరు ఉన్న అడ్రెస్, పర్మినెంట్ అడ్రెస్ ఒకటై ఉంటే అక్కడ ఉండే ఓ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. లేదంటే ప్రజెంట్ అడ్రెస్ కింద క్లిక్ చేసి అడ్రెస్ రాయాల్సి ఉంటుంది. ఇన్ని వివరాలు ఇచ్చిన తర్వాత కొనసాగించండీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీకు ఓ నెంబర్ కేటాయిస్తున్నట్లు వస్తుంది. గతంలో మీకు సర్టిఫికెట్ వచ్చి ఉంటే దాన్ని మీరు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అలా ఎంటర్ చేసిన తర్వాత శాశ్వత చిరునామా లేకుంటే తాత్కాలిక చిరునామా అని అడుగుతుంది. అందులో ఏది కావాలంటే దాన్ని మీరు క్లిక్ చేస్తే మీ ఊరి పేరు ఇతర వివరాలు కనిపిస్తాయి. అక్కడ ముందుగా మీరు ఊరి పేరు సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు రెండోసారి ఎందుకు అప్లై చేస్తున్నారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి రిలేటెడ్‌గా నాలుగు ఆప్షన్స్ ఉంటాయి. స్కూల్, కాలేజీలో అడ్మిషన్ కోసమా లేదా. ఉపాధి కోసమా, ఏవైనా స్కీమ్స్ కోసమా, రుణాల కోసమా, లేదా పేరు దిద్దుబాటు కోసమా అని చెప్పాల్సి ఉంటుంది. అలా క్లిక్ చేసిన తర్వాత ముందుకెళ్లండి అనే ఆప్షన్‌పై నొక్కితే అప్లికెంట్ పూర్తి వివరాలు వస్తాయి. అప్లై చేసిన వ్యక్తి ఎవరు, వయసు, తండ్రి పేరు, ఊరు, ఎప్పుడు అప్లై చేశారు. ఎప్పుడు అప్రూవ్ అయింది. ఇలా అన్ని వివరాలు వస్తాయి. ఆ తర్వాత చివరిగా ఉన్న రెండు ఆప్షన్స్‌పై క్లిక్ చేసి సమర్పించండి అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేయాలి. వెంటనే రెవెన్యూ అధికారులకు మీ రిక్వెస్ట్ వెళ్తుంది. ఇంతలో మీకు గతంలో ఇచ్చిన క్యాస్ట్ సర్టిఫికేట్,



ఆధార్ కార్డును స్కాన్ చేసి పీడీఎఫ్ రెడీ చేసుకోవాలి. ఇది 1 ఎంబీ లోపు సైజు ఉండాలి. ఆ వివరాలు పంపాలని మెసేజ్ వచ్చిన వెంటనే ఈ రెండూ ఒకే ఫైల్‌లో వాట్సాప్ ద్వారానే పంపించాల్సి ఉంటుంది. ఆ వివరాలు కరెక్ట్ అయితే 40 రూపాయలు చెల్లించాలని చూపిస్తుంది. క్యాస్ట్ సర్టిఫికెట్ మరోసారి జారీ చేస్తున్నందుకు ఈ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులను కూడా అక్కడే చెల్లించవచ్చు. చెల్లించు అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పేమెంట్ చేయాల్సి ఉంటుంది. పేమెంట్ విజయవంతమైనట్టు కూడా మెసేజ్ వస్తుంది. వచ్చిన వెంటనే సర్టిఫికెట్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. అందులో ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా కూడా మీరు వాడుకోవచ్చు. క్యాస్ట్ సర్టిఫికేట్‌తోపాటు రెసిడెన్స్, పుట్టిన తేదీ రిలేటెడ్ వివరాలు కూడా ఉంటాయి. అందుకే మూడు విషయాలు ఇంటిగ్రేట్ అయ్యి ఉంటాయి కాబట్టి దీన్ని ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అంటారు. ఇదే క్యాస్ట్ సర్టిఫికేట్‌గా కూడా చెల్లుబాటు అవుతుంది.

ఉన్న లెడీ ఆఫీసర్ తీరుతో అధికారులంతా విసిగిపోయారట. తమను పట్టించుకోకపోవడంతో ఇన్నాళ్లూ ఆవేదన పడ్డారట. సమస్యలపై స్పందించకపోయినా సర్దుకుపోయారట. ఉన్నతాధికారులు రిక్వెస్ట్ చేస్తే కూడా ఆ అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదట. ఇవన్నీ మనసులో పెట్టుకుని బాధ పడుతున్న అధికారులంతా..ఇప్పుడు ఒక్కసారిగా రిలాక్స్ అవుతున్నారట. కారణం త్వరలోనే ఆ పెద్ద ఆఫీసర్ రిటైర్ కాబోతున్నారట. ఇంతకీ ఎవరా ఆఫీసర్ అంటే సీఎస్ శాంతికుమారి అంటున్నారు.తెలంగాణ మొట్టమొదటి మహిళా సీఎస్‌గా 2023 జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టారు శాంతికుమారి. పాలనాపరంగా బయట పెద్దగా వివాదాలు, విమర్శలు లేకపోయినా..సహచర అధికారుల్లో మాత్రం శాంతికుమారి తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం తర్వాత ప్రభుత్వ పెద్దగా, మిగతా ఎయాల నుంచి మొదలు ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులందరికీ బాస్ స్థానంలో ఉన్న శాంతికుమారి అందుకు పెద్దగా ఉన్న శాంతికుమారి వారి సమస్యలు, ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని, దీంతో అధికారులంతా అమె తీరుపై విసిగిపోయారన్న చర్చ జరుగుతోంది.ఇక అధికారులతోనే కాదు మంత్రులతోనూ సీఎం శాంతికుమారి ఇలానే వ్యవహరించేవారన్న టాక్ వినిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని మినహా మంత్రులను కూడా పెద్దగా పట్టించుకోరట. మంత్రులు, ఐఏఎస్ అధికారుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు వచ్చే విజిటర్స్‌ను సీఎస్ శాంతి కుమారి అస్సలు కలిసేవారు కాదట. గతేడాది నవంబర్‌లో సడెన్‌గా పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్లారు శాంతి కుమారి.అయినా ఎవ్వరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో అప్పుడు ఆమె స్థాయిలో క్లియర్ చేయాల్సిన ఫైళ్లన్ని పెండింగ్‌లో పడిపోయి పాలనపై ప్రభావం పడిందట. ఇలా ప్రభుత్వ అధికారుల్లో ఆమె తీరుపై చాలా అసంతృప్తి వ్యక్తం అవుతుందట. కానీ కక్కలేక మింగలేక అన్నట్లు ఉన్నతాధికారి కాబట్టి లోలోన బాధపడుతూ వస్తున్నారట. అయితే త్వరలోనే ఆమె రిటైర్ కాబోతుండటంతో ఐఏఎస్ అధికారులంతా బిగ్ రిలీఫ్‌గా ఫీల్ అవుతున్నారట. కొత్తగా వచ్చే సీఎస్ అయినా తమకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, సమస్యలను పట్టించుకోవాలని కోరుకుంటున్నారట సెక్రటేరియట్ ఉద్యోగులు..

చేస్తూ.. పౌల్ట్రీ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి జిల్లాలను బర్డ్ ఫ్లూ వణికిస్తున్నది. అక్కడి కోళ్ల పరిశ్రమ కుదేలవుతున్నది. ఆంధ్రా సరిహద్దులోని కొన్ని తెలంగాణ జిల్లాల్లో కూడా ఈ వైరస్ సోకిందనే పుకార్లు షికార్లు చేస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇతర రాష్ట్రాల నుంచి వైరస్ రాకుండా కట్టడి చేసేందుకు చర్యలు తీసుకున్నది. ఇటు బాయిలర్, అటు లేయర్ కోళ్లు ఇతర ప్రాంతాల నుంచి రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి ఉమ్మడి జిల్లాకు వచ్చే బాయిలర్ కోళ్ల రవాణా నిలిచి పోయింది. గుడ్లను కూడా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం ఆగిపోయింది. కానీ, లేనిపోని పుకార్లతో భయం వెంటాడుతున్నది. బర్డ్ ఫ్లూ లేదని అధికారులు కొట్టిపారేస్తున్నా.. జిల్లావాసులు చికెన్ తినాలంటే భయపడుతున్నారు. కోడి గుడ్లు కూడా తినేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈ పరిణామాలు ఉమ్మడి జిల్లా పౌల్ట్రీపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని పౌల్ట్రీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుకార్ల షికార్లు: కోళ్లలో బ్లర్డ్ ఫ్లూ వైరస్ విజృంభిస్తున్నదని, చికెన్ తినవద్దని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. నిజానికి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వైరస్ ప్రభావం ఉన్నా.. మన తెలంగాణలో లేదు. కానీ, పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చికెన్ ప్రియులు భయపడుతున్నారు. వారానికి రెండు మూడు సార్లు లొట్టలేసుకొని తినే వారంతా ఇప్పుడు వెనకాముందు అవుతున్నారు. అయితే చికెన్, గుడ్లు తినవచ్చుని, ఎలాంటి భయం వద్దని పశుసంవర్ధక అధికారులు చెబుతున్నా.. అపోహలు మాత్రం వీడడం లేదు. సోషల్ మీడియా ప్రచారంతో పౌల్ట్రీ పరిశ్రమ నష్టపోయే ప్రమాదముందనే ఆందోళన యజమానుల్లో వ్యక్తమవుతున్నది. ఎప్పటి వరకు సరిపోవచ్చు?: కరీంనగర్ జిల్లాలో సుమారు 200 పౌల్ట్రీలు ఉన్నాయి. అందులో 72 లక్షల బాయిలర్, లేయర్ కోళ్లు ఉన్నాయి. ఆరు వారాలకోసారి విక్రయించే బాయిలర్ కోళ్లు ఎప్పటి వరకు జిల్లాకు సరిపోతాయనే దానిపై చర్చ నడుస్తున్నది. నిజానికి పౌల్ట్రీ రైతులు బాయిలర్ కోసం కోడి పిల్లలను తెచ్చుకుని పెంచుతారు. ఆరు వారాల తర్వాత వాటిని విక్రయిస్తారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో ఇతర రాష్ట్రాల నుంచి కోడి పిల్లలను తెచ్చుకునే పరిస్థితి లేదు. ఇప్పుడున్న కోళ్లు కొద్ది రోజుల వరకే అందుబాటులో ఉండవచ్చు. ఒకవేళ ఇతర రాష్ట్రాల్లో పరిస్థితులు మెరుగుపడకపోతే మన రాష్ట్రంలో చికెన్ ధరలు విపరీతంగా పెరిగే అవకాశముంటుంది.

## రైస్ మిల్ యజమానులకు హమాలీ కార్మికులకు మధ్య కుదిరిన కూలీరేట్లు



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: గత సంవత్సరం క్రితం హమాలి కార్మికులు రైస్ మిల్లర్లు కుదుర్చుకున్న హమాలి కూలి రేట్ల ఒప్పందం డిసెంబర్ 2024తో ముగియడంతో యజమానులకు డిమాండ్ నోటీస్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగిందని ఏఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెమ్ మల్లేష్ తెలిపాడు.స్పందించిన రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో గురువారం హమాలి కూలి రేట్ల ఒప్పందం అంగీకారానికి వచ్చిందన్నారు.గతంలో యజమానులు అన్ని రకాల పనులకు ఇచ్చిన పాత రేట్లపై 12 శాతం పెంచి ఇచ్చే విధంగా డిసెంబర్ 2026 వరకు వర్తించునని అన్నారు. చర్చలల్లో హమాలీ కార్మిక సంఘాల నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఘుంపెల్లి మునీశ్వర్, చింతం యాకన్న బొల్లి శ్రీనివాస్, సిరిపెల్లి పోషాలు,గాదం రవి, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మంద మల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చిబాబు, రవికుమార్, ఈర్ల రాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోలపై ముప్పేట దాడి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: వరుస ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. మావోయిస్టులకు పట్టున్న ఛత్తీస్ ఘడ్ కేంద్రంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుంది. ఏరివేత లో భాగంగా ఎన్ కౌంటర్ లు నిత్యకృతయమయ్యాయి. ఒక ఎన్ కౌంటర్ మరువక ముందే మరో ఎన్ కౌంటర్ జరుగుతుంది. ఎన్ కౌంటర్ జరిగిన ప్రతిసారి పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందుతున్నారు. నిన్న ఆదివారం ఛత్తీస్ ఘడ్, మహరాష్ట్ర సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో కాల్పుల మోత మోగింది. పోలీస్ బలగాలు, మావోయిస్టుల తూటాలకు 31 మంది మావోయిస్టులు మృతి చెందగా. మృతుల్లో 11 మంది మహిళలు, 20 మంది పురుషులు ఉన్నట్లు తెలిపారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ప్రకటనలో తెలిపారు. పక్కా సంచారంతో పోలీస్ బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతానికి చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టులకు, పోలీస్ బలగాలకు మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. మావోయిస్టుల ఏరివేత లో భాగంగా ఆఖీఉ, ౹ుఈ తో పాటు కేంద్ర బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురు పడడంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్టు బస్తర్ ఐజీ తెలిపారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, ఎన్ కౌంటర్ స్థలం నుండి 47, రైఫిల్, 303 ఆయుధాలతో పాటు మావోయిస్టులు తయారు చేసిన రాకెట్ లాంచర్, బిజిఎల్ లాంచర్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీన ఛత్తీస్ ఘఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూరు అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు జరిగిన జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. మరో ఒకటి నిన్న ఫిబ్రవరి 9వ తేదీన ఛత్తీస్ ఘడ్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ భారీ సంఖ్యలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. జనవరి నెలలో ఆరు ఎన్ కౌంటర్లు.. జనవరి 29 న జార్ఖండ్ రాష్ట్రంలోని చైబాసా, సోమావా పోలీస్ స్టేషన్ పరిధి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలం నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు తెలిపారు. జనవరి 19 వ తేదీన ఒడిశా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ బలగాలకు, మావోయిస్టుల మధ్య మొదలైన ఎదురుకాల్పులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కీలక నేతను కోల్పోయింది. కేంద్రకమిటీ సభ్యులు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి మృతి చెందారు. జనవరి 16 వ తేదీన ఛత్తీస్ ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లోని పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో పోలీస్ లకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ లు వెల్లడించారు. 16 వ తేదీన నుండి 17 వ తేది రెండు రోజుల పాటు జరిగిన ఎన్ కౌంటర్ లో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ తప్పించుకున్నారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ రెండు రోజులకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. పూజారి కంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు లేఖ లో పేర్కొన్నారు. జనవరి 12 వ తేదీన ఆదివారం ఉదయం బీజాపూర్ జిల్లా నేపనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రత దళాలకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీస్ తెలిపారు. ఘటన స్థలం నుండి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు వెల్లడించారు. - జనవరి 5 వ తేదీన నారాయణపూర్, దంతెవాడ జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటన లో ఒక జవాన్ మృతి చెందినట్లు పోలీస్ లు ప్రకటించారు.2025 కొత్త సంవత్సరం ప్రారంభమైన మూడు రోజులకే 3 వ తేదీన ఒడిశా సరిహద్దుల్లో బలగాలకు, మావోల కు జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు గారియాబాద్ పోలీస్ లు వెల్లడించారు. వరుస ఎన్ కౌంటర్లతో మావోయిస్టుల ఏరివేత..: మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు, ఆయా రాష్ట్ర పోలీసులు, మావోయిస్టుల ఏరివేతకు ఏర్పాటు చేసిన బలగాలు సెర్చ్ ఆపరేషన్ ను కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతాన్ని పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని జల్లడ పడుతున్నాయి. దీంతో మావోయిస్టు దళాలు ఎదురు పడడం లేదా పక్క సమాచారంతో బలగాలు మావోయిస్టులను మట్టుపెడుతున్నారు. ఈ సంవత్సరం 2025 జనవరి 3 తేదీన నుండి మొదలైన ఎన్ కౌంటర్లు వరుసగా కొనసాగుతున్నాయి.

## స్వశక్తి సంఘాలకు తక్కువ వడ్డీకే స్త్రీనిధి రుణాలు

### -స్త్రీనిధి ఆర్ఎం దుర్గా ప్రసాద్



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: మంథని పట్టణ సమాఖ్య పరిధిలో ఉన్న స్వశక్తి సంఘాలకు స్త్రీనిధి ఋణ సదుపాయాలు తక్కువ వడ్డీకి ఇవ్వటం జరుగుతుందని స్త్రీనిధి ఆర్ఎందుర్గా ప్రసాద్ తెలిపారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరములు పై బడిన ప్రతి మహిళలను గుర్తించి స్వశక్తి సంఘాల వల్ల కలుగు ప్రయోజనములను వివరరిస్తూ అవగాహన కల్పించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలనీ మెప్మా అర్పిలతో మరియు మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశమున్ని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఋణసదుపాయాలు ప్రతి మహిళా వినియోగించుకోగలరని స్త్రీనిధి ఆర్ఎం దుర్గా ప్రసాద్ కోరారు. స్లం ఏరియ పరిదిలో ఉన్న స్వశక్తి సంఘాలు బకాయిలను తక్షణం వంద శాతం రికవరీ పూర్తిచేయాలని ఆయన సూచించినారు. కొత్త సంఘాల ఏర్పాటు చేసి పేద మహిళలలకు ఆర్థిక అభివృద్ధి కల్పించాలని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ కోరారు. ఈ కార్యక్రమములో డీసీఎం సతీష్ బాబు, మంథని మున్సిపల్ కమ్యునిటి ఆర్గనైజర్ బందం లావణ్య ,శ్రీనిధి మేనేజర్ శోభ గారు, ఎస్ఎల్ఎఫ్ ఆర్పి ఎస్,అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్దూంపురం గ్రామాన్ని గురిజాల ఎంపీటీసీ లో కలపడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి




నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: పాత ముగ్దూంపురం గ్రామాన్ని గురిజాల ఎంపీటీసీ లో కలపడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం సీనియర్ అసిస్టెంట్ చంద్రకళకు అందించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాతూ,వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి ఆనుకుని ఉన్న పాత ముగ్దూంపురం గ్రామాన్ని ప్రత్యేక ఎంపీటీసీ గా ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో చెన్నారావుపేట ఎంపిటిసి లో కలపాలని అన్నాడు.పాత ముగ్దూంపురం గ్రామాన్ని నర్సంపేట మున్సిపాలిటీలో, ఎంపిటిసి గురజాల గ్రామంలో కలపడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపాడు.విలీన ప్రక్రియపై ప్రభుత్వ మరో మారు ఆలోచన చేసి ప్రజల సౌకర్యంగా ఉండే విధంగా చెన్నారావుపేట మండలంలో కలిపి, ప్రత్యేక ఎంపీటీసీ గ్రామంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు, మున్సిపాలిలో కలపడం వల్ల ఎలాంటి అభివృద్ధి ఉండదని, వ్యవసాయ రంగం కుంటు పడడంతో పాటు రియల్ ఎస్టేట్ మాఫియా పెరిగిపోతుందన్నాడు.వ్యవసాయ కార్మికులు జీవన ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఏనుగుతల నరేష్,జన్ను రమేష్,డివైఎఫ్ ఐ డివిజన్ నాయకులు గడ్డమీది బాలకృష్ణ ,వెంకన్న , నర్సింగరావు ,కార్తీక్,ప్రభాకర్ , రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో క్షయ వ్యాధిపై నివారణ సదస్సు



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి13: పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గురువారం వైద్య సిబ్బంది డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి( టీబీ) నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. దగ్గు దమ్ముతో బాధపడుతున్న అనుమానితుల వ్యక్తిల నుండి తెమడ నమూనాను సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అమరేంద్రరావు మాట్లాడుతూ టీబీ సోకిన వ్యక్తులు దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి అని కనుక ఇది నిర్ధారణ అయిన వారు ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయరాదని దీనివలన ఇతరులకు త్వరగా ఈ టీబీ వ్యాప్తిస్తుందని ముఖ్యంగా వ్యాధిగ్రస్తుల వద్దకు చిన్నపిల్లలను ఉంచ వద్దని వారికి ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న కారణంగా ఇది వారికి త్వరగా వ్యాపిస్తుంది అని తెలిపారు. లక్షణాలు జ్వరంతో మొదలై రెండు నుండి మూడు వారాల వరకు క్రమం తప్పక కుండ దగ్గు వస్తుంటే దానిని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకొని ఒకవేళ టీవీ వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడాలని టెక్నీషియన్ డాక్టర్ సూచించారు. వ్యాధి సోకినవారికి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమం లో 30 మంది దగ్గర నుండి తెమడ శాంపుల్ సేకరించి టు నాట్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేస్ మనీ, హెచ్ ఓ రమేష్ , ఎస్ టి ఎస్ వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి లావణ్య, ఏఎన్ఎం ఏ దుర్గా, ఏఎన్ఎం ఎం శృతి, ఆశా వర్కర్ లు ఏ సరిత, జై జయ, వి విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక
శుక్రవారం 14-02- 2025




# ఆయన నాకు దైవంతో సమానం



మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. “చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. ‘వాల్తేరు వీరయ్య’ సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది. అమ్మ ఎడమ కాలి ఎముకకు పెద్ద సమస్యే వచ్చింది. ట్రీట్‌మెంట్ విషయంలో ఎక్కడా సరైన సమాధానం దొరకలేదు. అప్పుడు చిరంజీవిగారి సాయం కోరాను. ఎంతో మొహమాటంగా అడిగాను.

# ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉంది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. “ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో” అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి ‘ఫౌజీ’ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. “మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. ‘సీతారామం’ తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు” అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ నటిస్తున్నారు.

# ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్



నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం ‘హరిహర వీరమల్లు’, ‘ది రాజాసాబ్’తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. ‘హరిహర వీరమల్లు’ లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే ‘ది రాజా సాబ్’ చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం” అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా” అని అన్నారు.

## బ్యాగ్రౌండ్ లేకున్నా..

# తనదైన శైలిలో సినిమాలు..



సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన డేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి.. ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీలో కీలకపాత్ర పోషించింది. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే.

# అనారోగ్యం వల్ల ఒక్కోసారి వైవాహిక జీవితంలో భారీ మూల్యం

## విడాకులపై సమంత కామెంట్



అక్కినేని నాగచైతన్య, సమంత 2017లో ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య ‘తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ’ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు తీసుకున్నాం’ అని స్పష్టం చేశాడు. తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాలను వివాహం చేసుకున్న నాగచైతన్య ‘తండేల్’ విజయంతో ముందుకు సాగిపోతున్నాడు. అలానే... సమంత విడాకుల అనంతరం వెబ్ సీరిస్ మీద దృష్టి పెట్టి జాతీయు స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని నటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాతగానూ తన సత్తాను చాటాలని తహతహలాడుతోంది.

# అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్



దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.